www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 3 ఆగస్టు 2024
5
ఏలూరు

త్వరలో ఏలూరులో వందేభారత్ హాల్ట్

రైల్వే ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హామీ :ఎంపీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు రైల్వే స్టేషన్‌లో త్వరలో వందేభారత్ రైలు ఆగుతుందని రైల్వే ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేవేంద్రకుమార్ హామీ ఇచ్చారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఢిల్లీ రైల్ భవన్‌లో రైల్వే ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోచింగ్) దేవేంద్ర కుమార్‌ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు రైల్వేస్టేషన్‌లో వందే భారత్ రైలు హాల్ట్ (నిలుపుదల) చేయాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో ఏలూరులో వందే భరత్ రైల్ నిలుపుదల అయ్యేలా చూస్తానని దేవేంద్ర కుమార్ హామీ ఇచ్చారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రకటన ద్వారా తెలిపారు.

అన్నదాతకు అన్యాయం..!

నాట్లు వేసి 30 రోజుల దాటితేనే పంట నష్టం నమోదు

ప్రభుత్వ నిబంధనలతో ఏ రైతుకూ అందని పరిహారం

రెండు జిల్లాలో ప్రాథమిక అంచనా మేరకు 32 వేల ఎకరాల్లో నాట్లు మునక

1600 ఎకరాల్లో నారుమడులు పనికిరాని పరిస్థితి

ఎకరాకు రూ. పది నుంచి రూ.15 వేలు పెట్టుబడి

నారు దొరక్క, నాట్లు దెబ్బతిని దిక్కుతోచని స్థితిలో రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వరదలు, భారీ వర్షాలతో ఖరీఫ్ సాగు చిన్నాభిన్నంగా మారింది. వేలాది ఎకరాల్లో నాట్లు, నారుమడులు దెబ్బతిన్నాయి. కష్టకాలంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిబంధనల పేరుతో అన్నదాతకు అన్యాయం చేసేందుకు పూనుకుంది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ సీజన్‌లో విరుచుకుపడిన వరదలకు రెండు జిల్లాలో దాదాపు 32 వేల ఎకరాల్లో నాట్లు, 1600 ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాల్లో తేలింది. అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు లక్షా 20 వేల ఎకరాల్లో నాట్లు వేస్తే దాదాపు 30 వేల ఎకరాల్లో నాట్లు దెబ్బతిన్నాయి. పదివేల ఎకరాల్లో నారుమడులు వేస్తే 1,450 ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో 1500 ఎకరాల్లో నాట్లు, 140 ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాల్లో తేల్చారు. ఇవన్నీ

ఉంగుటూరు మండలంలో దెబ్బతిన్న నాట్లు

పూర్తిగా దెబ్బతిన్న పొలాలు మాత్రమే. 50 శాతంపైగా దెబ్బతిన్న నాట్లు, నారుమడులను లెక్కల్లోకి తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. వరద నీరు తగ్గడంతో పంట నష్ట పరిహారానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీచేసిన ఆదేశాల ప్రకారం రెండు జిల్లాలో ఏ ఒక్క రైతుకూ నష్టపరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. దెబ్బతిన్న పంట పొలాలన్నీ నాట్లు దశలోనే ఉన్నాయి. నాట్లు మమ్మురంగా సాగుతున్న తరుణంలో వరదలు విరుచుకుపడ్డాయి. పశ్చిమలోని తాడేపల్లిగూడెం మండలం తప్ప రెండు జిల్లాల్లో ఏ ఒక్క మండలంలోనూ నాట్లు నాటి 30 రోజులు దాటలేదు. నాట్లు నాటిన వారం, 15 రోజుల్లోనే మొత్తం దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.పది నుంచి రూ.15 వేల వరకూ రైతులు పెట్టుబడులు పెట్టారు. నాట్లు నాటేందుకు ఎకరాకు రూ.5,500, దమ్ముకు రూ.4,200, విత్తనాలకు రూ.800, గట్టులంకలు వేయడానికి, ఇతర ఖర్చులు మొత్తం తడిసిమోపడయ్యాయి. రెండు జిల్లాల్లో దాదాపు 32 వేల ఎకరాలు పొలాలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఇంకా వేలాది ఎకరాల్లో నాట్లు 50శాతంపైగా దెబ్బతిన్నాయి. నారుమడులు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదని తేట తెల్లమవుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాట్లు నాటి 30 రోజులు దాటకపోవడంతో పరిహారం అందే పరిస్థితి రెండు జిల్లాలోనూ లేకుండా పోయింది. నారుమడులు దెబ్బతిన్న రైతులకు మాత్రం 80 శాతం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పంట ఏ దశలో దెబ్బతిన్నా పరిహారం అందించాల్సిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది.

మళ్లీ నారుమడులు వేసి నాట్లు వేయాలంటే అదనంగా మరో రూ.15 వేల వరకూ పెట్టుబడి పెట్టాలి. ఒకే సీజన్‌లో రెండు సార్లు రైతులు ఏవిధంగా పెట్టుబడి పెడతారో ప్రభుత్వం చెప్పాల్సి ఉంది. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బీమాపై నీలినీడలు

దెబ్బతిన్న పంటలకు సంబంధించి బీమా పరిహారం సైతం అందే పరిస్థితి లేకుండా పోయింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించి టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ విధివిధానాలు ప్రకటించలేదు. దీంతో రైతులకు సంబంధించి బీమా ప్రీమియం చెల్లించిన పరిస్థితి లేకుండా పోయింది. దీంతో బీమా పరిహారం అందదని తెలుస్తోంది. బీమా అందజేతకు సంబంధించి ఉన్న నిబంధనలు సైతం రైతులకు అడ్డంకిగా మారినట్లు చెబుతున్నారు. ఏవిధంగా చూసినా ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం రైతులకు అందే అవకాశం కనిపించడం లేదు. నిబంధనలతో సంబంధం లేకుండా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వమే పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఏవిధంగా ముందుకు సాగుతుందో చూడాల్సి ఉంది.

దెబ్బతిన్న పొలాలను చూసి ఏం చేయాలో అర్థం కావడం లేదు..

వెలగలేటి మోహనరావు, కౌలురైతు, బువ్వనపల్లి, నిడమర్రు మండలం

మాది నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామం. గ్రామంలో రెండెకరాలు, పక్క గ్రామం మందలపర్రులో మూడెకరాలు కౌలుకు తీసుకుని ఖరీఫ్‌లో సాగుచేశాను. ఐదెకరాల పొలంలోనూ నాట్లు వేశాను. కాపారం కాలువకు గండిపడడంతో బువ్వనపల్లిలో రెండెకరాలు మునిగిపోయింది. ఎకరాకు రూ.11 వేలు చొప్పున రూ.22 వేలు పెట్టుబడి పెట్టాను. మందలపర్రు పొలంలో నాట్లు 50 శాతం వరకూ దెబ్బతిన్నాయి. మళ్లీ నాటేందుకు నారు దొరకడం లేదు. నారుకోసం తిరుగుతున్నా దొరకడం లేదు. అధికారులెవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.'

నాసిరకం భోజనం పెడితే చర్యలు

సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని, నాసిరకం భోజనం అందిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను హెచ్చరించారు. నూజివీడులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మంత్రి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట చేసే ప్రదేశాలు, టాయిలెట్లు, బాలికల విశ్రాంతి గదులను పరిశీలించారు. వసతి గృహం ఆవరణలో పారిశుధ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినులను వసతుల వివరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలికలు తాగునీరు, టాయిలెట్స్ శుభ్రత, బెడ్లు, విద్యుత్ సమస్య, భోజనాలకు సంబంధించి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు మెనూను వసతి గృహాల్లో తప్పనిసరిగా పాటించాలన్నారు. తాను మరలా

హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

ఆకస్మిక తనిఖీ చేస్తానని, అప్పుడు కూడా ఇటువంటి ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని సిబ్బందిని హెచ్చరించారు. తక్షణం ఫ్యాన్లు బిగించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో బెడ్లు, టాయిలెట్స్, వంటశాల, తాగునీరు, శానిటేషన్ తదితర సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ హాస్టల్లో సుమారు 190 మంది బాలికలు ఉంటున్నారని ఇంకా కొన్ని టాయిలెట్స్ అవసరం అని మంత్రి దృష్టికి తేగా త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. మంత్రి వెంట సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం

సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలుపై స్పష్టత ఇవ్వాలని, కేంద్రంతో పోరాడి రాష్ట్రానికి నిధులు సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని చామర్తి పాపారావు కళ్యాణ మండపంలో సిపిఎం జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పి.కిషోర్, మొడియం నాగమణి, ఎం.జీవరత్నం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంతెన సీతారాం మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను ఓడించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కూడా అవే చెప్పుల్లో కాలు పెడుతున్నట్లుగా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, అమ్మకు వందనం వంటి పథకాల పేర్లు మార్చారే తప్ప వాటి అమలుపై ఇంతవరకూ విధివిధానాలు ప్రకటించలేదన్నారు. ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. చాలా చోట్ల స్కీం వర్కర్లు, చిన్న ఉద్యోగులపై అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వేధింపులకు గురిచేయడం, ఉద్యోగాల నుంచి తొలగించే చర్యలు చేపట్టడం దారుణమని విమర్శించారు. చిరుద్యోగులపై వేధింపులు ఆపాలన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ధరలు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, మరలా రాష్ట్ర రాజధానికి కేంద్రం 15 వేల కోట్ల రూపాయలు అప్పు రూపంలో ఇస్తే అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిపోతుందని చెప్పారు. రాష్ట్రానికి అప్పులు కాదని నిధులు సాధించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ, ఎర్ర కాలువ భూ సమస్యలు పరిష్కరించి, పేదలకు భూ పంపిణీ చేయాలన్నారు. ఉపాధి హామీ బకాయిలు రూ.110 కోట్లు వెంటనే విడుదల చేసి కూలీలకు అందించాలన్నారు. వరదల వల్ల నిరాశ్రయులైన వారిని, పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు డిఎన్‌విడి.ప్రసాద్, జి.రాజు, తెల్లం రామకృష్ణ, ఆర్.లింగరాజు, పి.సూర్యారావు, కె.శ్రీనివాస్, పిల్లి.రామకృష్ణ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం, మొక్కజొన్న రైతులకు సొమ్ములు ఇవ్వాలి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

దళారుల చేతిలో మోసపోయిన పోలవరం మండలానికి చెందిన రైతులు, కౌలు రైతులకు ధాన్యం, మొక్కజొన్న సొమ్ములు ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గవరవరం పాత పొగాకు గోడౌన్స్ వద్ద రైతులు, కౌలు రైతులు చేస్తున్న రిలే దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ మేరకు శుక్రవారం వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ దీక్షలకు రైతు సంఘం, సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వెంటనే స్పందించి రైతులకు, కౌలు రైతులకు మొక్కజొన్న, ధాన్యం సొమ్ములు ఇప్పించేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. దళారుల మోసాలకు గురై అన్నదాతలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం మండలంలోని పలు గ్రామాల రైతులకు, కౌలు రైతులకు దళారులు చెల్లించాల్సిన రూ.2.20 కోట్లు అందకపోవడం వల్ల ఖరీఫ్ సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు, కౌలు రైతులకు పంటల సొమ్ము

రైతు, సిఐటియు ఆధ్వర్యంలో వంటా వార్పు

ఇప్పించి ఆదుకోవాలని కోరారు. దళారుల మోసాలు అరికట్టే విధంగా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలవరం, పాత పట్టిసీమ, కొత్త పట్టిసీమ, గూటాల, బంగారుపేట, కృష్ణారావుపేట, నూతన్న గూడెం, ప్రగడపల్లి తదితర గ్రామాలకు చెందిన బాధిత రైతులు కరిబండి ప్రభాకరరావు, పి.రవిచంద్రుడు, ఆకుల రాజా, ఎండపల్లి వీర్రాజు పాల్గొన్నారు.

రైతులకు మాజీ ఎంఎల్ఎ బాలరాజు మద్దతు

గవరవరంలో ఆందోళన చేస్తున్న రైతులకు మాజీ ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు మద్దతు తెలిపారు. రైతులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. రైతులను మోసం చేసిన దళారులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు.

కొనసాగిన రైతుల ఆందోళన..

రైతులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఎంఎల్ఎ చిర్రి బాలరాజు

వంటావార్పు చేసి నిరసన తెలుపుతున్న రైతు సంఘం, సిఐటియు నేతలు, రైతులు

సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము రైతుల పక్షపాతులమని, రైతుల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీక్షలు విమరించాలని కోరారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

పోలీసు సిబ్బంది సమస్యలు స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీసు సంక్షేమ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నేరుగా పాల్గొని సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందికి ఇచ్చిన ఫిర్యాదులను, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన వారికి భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసు ఎంతో ఒత్తిడికి గురవుతారని, వారి సమస్యలను తీర్చేందుకు చేసేందుకు జిల్లా స్థాయి పోలీసు అధికారులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

పోలీసు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. వారికి మరింత మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ఏలూరు :ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో రేఖాచిత్రాన్ని పరిశీలించిన అనంతరం పట్టణంలో సుడిగాలి పర్యటన చేసి వివిధ ప్రాంతాల్లో అన్ని పురవీధులను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎక్కడెక్కడ పోలీస్ సిబ్బందిని నియమించాలనే విషయాలపై ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్, ఆర్ఆర్.పేట, పవర్‌పేట, ఏలూరు పాత బస్టాండ్, ఆదివారపుపేట, కండ్రికగూడెం, తంగెళ్లమూడి, అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఏలూరు కొత్త బస్టాండ్, శాంతి నగర్, ఏలూరు వన్ టౌన్, టూ టౌన్, త్రీటౌన్‌లో ఉన్న అన్ని ప్రాంతాల్లో స్వయంగా బైక్ నడుపుకుంటూ పరిశీలించారు. ఎక్కడెక్కడ రద్దీ ప్రదేశాలు ఉన్నాయో, ఎక్కడెక్కడ ట్రాఫిక్ సిబ్బంది నియమించాలనే విషయాలపై పరిశోధించి అధికారులకు సూచనలు, సలహాలు ఆదేశాలు ఇచ్చారు.

గోదావరి తగ్గుముఖం

ముంపునుంచి బయటపడుతున్న పొలాలు

స్పిల్‌వే నుంచి 8,33,097 క్యూసెక్కుల వరద నీరు దిగువకు

ప్రజాశక్తి - పోలవరం

గత కొన్ని రోజులుగా పెరిగిన గోదావరి నీటిమట్టం శుక్రవారం నాటికి తగ్గుముఖం పట్టింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 8,33,097 క్యూసెక్కుల వరద జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 31.880 మీటర్లు, దిగువన 23.320 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు పోలవరం ప్రాజెక్టు అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు దిగువన పోలవరం గ్రామ పరిధిలో గోదావరి నీటిమట్టం 22.607 మీటర్లకు చేరుకున్నట్లు, 8,29,900 క్యూసెక్కుల వరద జలాలు దిగువకు విడుదల చేసినట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 35 అడుగులకు చేరుకుంది.



వరద నుంచి బయటపడుతున్న పొలాలు

పోలవరంలో గోదావరి నీటిమట్టం తగ్గడంతో కడమ్మ స్లూయిజ్ వద్ద నీటిమట్టం తగ్గింది. దీంతో ఏటిగట్టుకు కుడివైపున ఉన్న కొండవాగుల జలాలు గోదావరిలోకి ప్రవహిస్తున్నాయి. తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంటపొలాలు క్రమక్రమంగా వరద నీటి నుంచి బయటపడుతున్నాయి.

బాలుర వసతి గృహం సమస్య పరిష్కరించాలి

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ర్యాలీ, వినతి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెం మండల కేంద్రంలోని కళాశాల బాలుర వసతి గృహం సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బుట్టాయగూడెం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యు.వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర వసతి గృహం పూర్తిగా పాడైపోయి శిథిలావస్థకు చేరుకుందన్నారు. వసతి గృహం సీలింగ్ పెచ్చులు ఊడి ప్రమాదకరంగా ఉందన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాలు సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు చదువుకునేందుకు కళాశాలకు వస్తున్నారన్నారు. సరైన వసతులు కల్పించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నూతన వసతి గృహం నిర్మించాలని కోరుతూ కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినప్పటికీ స్పందించలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నూతన వసతి గృహాన్ని

ర్యాలీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు

విద్యాకానుక పుస్తకాలు అందించిన మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు విద్యా కానుక పాఠ్యపుస్తకాలను ఆయన శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచి ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ



పుస్తకాలు అందిస్తున్న మంత్రి పార్థసారథి

కార్యక్రమంలో గ్రామ సర్పంచి సిహెచ్.లక్ష్మీవిక్టర్‌బాబు, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఒ ప్రభాకర్, ఎంఇఒ కె.సర్వేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ కె.యోహాన్, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

41 మంది సిఐలు బదిలీ

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు రేంజ్ పరిధిలో 41 మంది సిఐలను బదిలీలు చేస్తూ ఏలూరు రేంజ్ డిఐజి ఐజి అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటు జిల్లా ఎస్‌పిలు అటు కలెక్టర్లు బదిలీలు అయ్యారు. రెండు రోజుల క్రితం డిఎస్‌పిల బదిలీలు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏలూరు రేంజ్ పరిధిలో పనిచేస్తున్న 41 మంది సిఐలను బదిలీలు చేస్తూ ఏలూరు రేంజ్ డిఐజి ఐజి అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కొనసీమ, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణ జిల్లాల పరిధిలో వీరంతా ప్రస్తుతం పని చేస్తూ ఉన్నారు. కొందరిని తూర్పుగోదావరి నుంచి ఏలూరు జిల్లాకు ఏలూరు జిల్లా నుంచి కృష్ణా జిల్లాకు బదిలీ చేశారు. మరికొందరిని ఏలూరుకు బదిలీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి సిఆర్‌పిల వినతి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఎంఆర్‌సి పరిధి నుంచి కాంప్లెక్స్ పరిధికి తమను బదలాయించాలని ఆగిరిపల్లి మండలంలో సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న సిఆర్‌పిలు కోరారు. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు ముల్లంగి రామారావు, షేక్ బాజీ, మేకల సుభాషిణి, భటుమర్తి సుజాత పాల్గొన్నారు.

న్యాయం చేసేవరకూ పోరాటమే..!

దళారికి పంట అమ్మి మోసపోయాం
బంగారం తాకట్టు పెట్టి, వడ్డీకి తెచ్చి సాగు చేశాం
పంట ఉన్న గోడౌన్ వద్ద రైతుల ఆందోళన
పాలకులు, అధికారులు స్పందించాలని వేడుకోలు

ఆందోళన చేస్తున్న రైతులు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

దళారిని నమ్మి పంట అమ్మి మోసపోయామని పోలవరం మండలానికి చెందిన రైతులు వాపోతున్నారు. బంగారం తాకట్టు పెట్టి, వడ్డీకి డబ్బులు తెచ్చి వ్యవసాయం చేసి ఆ పంటను దళారికి అమ్మి మూడు నెలలవుతున్నా ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబం గడవడం కూడా చాలా ఇబ్బందిగా ఉందని, పాలకులు, అధికారులు స్పందించి తమకు డబ్బులు ఇప్పించాలని, లేకపోతే తమకు ఆత్మహత్యే గతి అని బాధిత రైతులు వాపోతున్నారు. కొయ్యలగూడెం మండలంలోని గవరవరంలో మొక్కజొన్న, ధాన్యం ఉన్న గోడౌన్ వద్ద ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

పోలవరం మండలంలోని బంగారంపేట, పోలవరం, కృష్ణారావుపేట, పట్టిసీమ, పాత పట్టిసీమ, తాడిపూడి, రామయపేట గ్రామానికి చెందిన రైతుల నుంచి సుమారు 150 ఎకరాలకు పైనే రూ.2.25 కోట్ల విలువైన పంటను గూటాల గ్రామానికి చెందిన పన్నూరి సూరిబాబుకు పంటను అమ్మారు. సూరిబాబును నమ్మి ఎలాంటి పూచీకత్తు తీసుకోలేదు. దాదాపు 138 మందికి పైగా రైతులు ధాన్యం అమ్మి ఇప్పుడు సమస్యల సుడిలో చిక్కుకున్నారు. సమస్యపై బాధిత రైతులు సదరు దళారిని సంప్రదించగా, తనకు ఇవ్వాల్సిన కమీషన్ ఏజెంట్ ఇవ్వలేదని, ఇచ్చినప్పుడు ఇస్తానని నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో ఒక్కసారిగా నివ్వెరపోయారు. రైతులందరూ విషయం తెలుసుకోవడానికి ప్రయత్నించగా సదరు దళారి చింతలపూడికి చెందిన కమీషన్ ఏజెంట్‌కు మొక్కజొన్న, ధాన్యం విక్రయించగా ఆ ఏజెంట్ కొయ్యలగూడేనికి చెందిన ఏజెంట్‌కు విక్రయించాడని తెలుసుకున్నారు. దీంతో రైతులు తదుపరి కార్యాచరణలో భాగంగా మొక్కజొన్న, ధాన్యం కొయ్యలగూడెం మండలంలోని గవరవరంలో ఒక ప్రయివేటు గోడౌన్‌లో ఉందని సమాచారం అందుకుని అక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే నాయకులు ఇప్పుడు గప్‌చుప్ అయ్యిపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భార్యా పిలలను వదిలి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. తమకు వ్యవసాయం తప్ప మరొకటి తెలియదని, కాస్తో కూస్తో పెద్దలు ఇచ్చిన బంగారంతో వ్యవసాయం చేస్తున్నామని, ప్రకృతి సహకరిస్తే పెట్టిన పెట్టుబడి వస్తుందని, ఆ పెట్టుబడి కూడా ఇప్పుడు దళారుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తే ఇలాంటి సమస్యలు ఎదుర్కోమని చెబుతున్నారు. తమ సొమ్ము వచ్చేవరకూ ధర్నా ఆపేది లేదని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చట్టాలు ప్రభుత్వాలు తీసుకొస్తే భవిష్యత్తులో ఏ రైతుకు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయన్నారు. రైతే రాజు అనే పదం నిజం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉందన్నారు.

డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్యే గతి

కరిబండి ప్రభాకర్, పోలవరం

12 ఎకరాల్లో వ్యవసాయం చేస్తాను. రెండు ఎకరాలు సొంతం, మిగిలిన పది ఎకరాలు కౌలుకు చేస్తాను. సుమారు రూ.మూడు లక్షలు రెండు రూపాయాల వడ్డీకి తెచ్చి వ్యవసాయ చేస్తున్నాను. దళారి సూరిబాబు నుంచి ధాన్యం, మొక్కజొన్న కలిపి రూ.ఐదు లక్షలు రావాలి. మూడు నెలల నుంచి తిప్పుకుంటున్నాడు. వడ్డీకి తెచ్చిన వ్యక్తి ఒత్తిడి చేస్తున్నాడు. ఈ డబ్బు రాకపోతే పిల్లల చదువులు ఆగిపోతాయి. ఇల్లు గడవదు. దళరి నుంచి డబ్బు రాకపోతే ఆత్మహత్యే గతి.

డబ్బు రాకపోతే చచ్చిపోతాను

రాయడి త్రిమూర్తి, పాత పట్టిసీమ

మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని మూడు రూపాయాలు వడ్డీకి తెచ్చి వ్యవసాయం చేస్తున్నాను. దళారి నుంచి రూ.రెండు లక్షలు రావాల్సి ఉంది. దళారిని అడిగితే సరిగా సమాధానం చెప్పడంలేదు. డబ్బులు లేకపోవడంతో ఇల్లు గడవడంలేదు. పిల్లలు భవిష్యత్తు బాగుండాలని ఎంతో కష్ట పడుతున్నాను. కాని వేరే ఇంటి వద్ద ఉంటే చాలా బాధగా ఉంది. ఈ డబ్బు చేతికి అందకపోతే ఇక్కడే చచ్చిపోతాను.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

పాశాల రావ్‌చంద్రుడు, కృష్ణరావుపేట

తొమ్మిది ఎకరాలు కౌలుకు చేస్తున్నాను. రూ.రెండు లక్షలకు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టాను. దళారి సూరిబాబుకు పంట అమ్మి మూడు నెలలవుతున్నా డబ్బు రావడంలేదు. డబ్బులు అడగటానికి వెళ్తే ఆ వ్యక్తిలో స్పందన లేదు. ప్రభుత్వం జోక్యం చేసుకుని మా డబ్బు వచ్చేలా అధికారులు, పాలకులు కృషి చేయాలి.

గోడౌన్‌లో సరుకు బయటకు వెళ్లనివ్వం

దత్తి సూర్యనారాయణ, బంగారపుపేట

నేను, మా తమ్ముడు వెంకట్రావు ఇద్దరి మీద పది ఎకరాలు కౌలుకు చేస్తున్నాం. ఇద్దరికి కలిపి సుమారు రూ.ఆరు లక్షలు వస్తాయి. పెట్టుబడి రూ.నాలుగు లక్షలు దాకా అయ్యింది. కొంత బంగారం తాకట్టు పెట్టి, కొంత వడ్డీకి తీసుకుని వ్యవసాయం చేస్తున్నాం. తమకు న్యాయం చేసేదాకా గోడౌన్‌లో ఉన్న సరుకు బయటకు వెళ్లనివ్వం. అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలి.

న్యాయం జరిగేవరకూ పోరాడతాం

డి.సత్యనారాయణ, రామయపేట

నాలుగు ఎకరాలు కౌలుకు చేస్తున్నాను. రూ.రెండు లక్షలు పెట్టుబడి పెట్టాను. బంగారం తాకట్టు పెట్టి రూ.లక్ష, మరో రూ.లక్ష వడ్డీకి తెచ్చాను. ఇప్పుడు ఆ డబ్బులు కట్టాలి. ఎక్కడా అప్పు కూడా పుట్టడంలేదు. సూరిబాబు పరిచయస్తుడే కాని ఇలా చేస్తాడనుకోలేదు. ఆరోగ్యం బాలేదని ఎంత తిరిగినా ఆయనలో స్పందన లేదు. నాకు రూ.మూడు లక్షలకు పైగా రావాలి. న్యాయం జరిగే వరకూ ఇక్కడే పోరడతాం.

నూతన ఆర్‌టిసి బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు డిపో నుంచి డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు బస్సు సర్వీసులను ఆర్‌టిసి యాజమాన్యంతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక నూజివీడు బస్సు డిపోలో నూజివీడు నుంచి బెంగుళూరుకు రెండు నూతన బస్సు సర్వీసులను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన బస్సును మంత్రి పార్థసారథి నడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో మేనేజర్ పవన్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠ్య, నోటు పుస్తకాలు అందజేత

రాష్ట్రంలోని 2.50 లక్షల మంది కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు అందిస్తున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడులోని మదుపల్లి తాతయ్య బాబు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు విద్యాకానుక కింద పాఠ్య, నోటు పుస్తకాలను మంత్రి శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐఒ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత పాల్గొన్నారు.

ఆర్‌జియుకెటి నూజివీడు క్యాంపస్ సందర్శన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటి నూజివీడు క్యాంపస్‌ను నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎఎస్‌ఐసి) హైదరాబాద్ అధికారులు ఎస్‌కె.సుబ్రమణి, జనరల్ మేనేజర్ టి.ముత్తుకుమారాన్, డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు క్యాంపస్‌లోని వివిధ శాఖల ప్రయోగశాలలను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్‌తో పాటు వివిధ విభాగ అధిపతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సంస్థ ద్వారా విద్యార్థులకు ఇచ్చే వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు.

పాఠశాలలో పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని కుంతలగూడెం ఎంపిపి స్కూల్లో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం, ఉపాధ్యాయులు , విద్యార్థులు వెంకయ్య చిత్రపటానికి పుల మాలలు వేసి నివాళులర్పించారు.

ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యుడికి నిత్యావసర సరుకులు

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

పెదవాగు ప్రాజెక్టు గండి పడి అల్లూరి నగర్ గ్రామంలో ఇల్లు కొట్టుకుపోయిన ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యుడు యుకె.దుర్గారావుకు ఆ యూనియన్ ఆధ్వర్యంలో కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. మండలంలోని సిఐటియు అనుబంధమైన ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కురిమెళ్ల శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ సమావేశం నిర్వహించారు. యూనియన్ సభ్యులందరూ కుల, మత, జాతి వివక్ష బేధం లేకుండా సుఖ సంతోషాల్లో, కష్టనష్టాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటున్నామని నిరూపించారు. గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పెదవాగు ప్రాజెక్టు గండి పడి అల్లూరి నగర్ గ్రామం లో ఇల్లు కొట్టుకుపోయిన యూనియన్ సభ్యుడు యుకె.దుర్గారావుకు యూనియన్ ఆధ్వర్యంలో కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు.

స్ఫూర్తిదాయక సేవలందించేందుకు సిద్ధం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

సమాజంలో స్ఫూర్తిదాయకమైన సేవలందించేందుకు ముందుకొచ్చేవారికి తాను చేతనైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని, గతం నుంచి తమ కుటుంబం సేవా కార్యక్రమాల్లో ఎందరికో ఆదర్శంగా నిలిచిందని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి అన్నారు. ఏలూరు శనివారపుపేట హైస్కూల్ ప్రాంగణంలో కారంపూడి ఫౌండేషన్ 14వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం విజయవాడ సెంటిని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు.

అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రైతులకు, కౌలు రైతులకు వెంటనే అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక రోటరీ క్లబ్‌లో రైతు సంఘం జిల్లా సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కోర్స జలపాలు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ నుంచే అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం పథకం అమలు చేయాలని కోరారు. భారీ వర్షాలు, వరదల వల్ల పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ పంటలు సాగు చేయడానికి పెట్టుబడి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణం అందిస్తే అన్నదాతలకు మేలు జరుగుతుందన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని ఇప్పలపాడులో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వసతులు ఏర్పాటు చేయాలని పిడిఎస్‌ఒ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్‌ఒ జిల్లా కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి విద్యార్థులతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుచ్చిరాజు, శ్రీను, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - దెందులూరు

ఏలూరు కొత్తపేట సచివాలయంలో పని చేస్తున్న ఎఎన్‌ఎం కోటం దుర్గ కుమార్తె లివర్ సమస్యతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలుసుకున్న సాయి హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం ఈ పాప చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పాప వైద్య ఖర్చులకు రూ.పది వేలు అందించారు.

పోలవరం సిఐ మధుబాబు బదిలీ

పోలవరం : పోలవరం సిఐగా విధులు నిర్వహిస్తున్న గుమ్మడి మధుబాబు శుక్రవారం బదిలీపై రాజమండ్రి త్రీ టౌన్‌కి వెళ్లారు. ఇప్పటి వరకు పలు సమస్యాత్మక వివాదాలను, కేసులను పరిష్కరించి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో నిర్విరామంగా కృషి చేసిన సిఐ సేవలను పలువురు కొనియాడారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఆగి ఉన్న లారీని ట్రాక్టర్ ఢీ కొనడంతో ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలైన ఘటన జీలుగుమిల్లిలోని గ్యాస్ గోడాన్ సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కుక్కునూరు మండలం దాచారం గ్రామానికి చెందిన జి.సాయి దర్భగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో మామిళ్లవారిగూడెం నుంచి ట్రాక్టర్‌పై దర్భగూడెం వెళ్తుండగా గ్యాస్ గోడాన్ సమీపంలో అదుపుతప్పి ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయికి తీవ్ర గాయాలయ్యాయి. సాయిని స్థానికులు జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

భార్యను వేధిస్తోన్న భర్తపై కేసు

టి.నరసాపురం : మద్యానికి బానిసై భార్యను వేధిస్తోన్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి పుష్పరాజ్యం, భర్త ప్రసాద్‌కు 25 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన ప్రసాద్ రోజూ మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యని మానసికంగా, శారీరకంగా వేధిస్తూ కొడుతుండేవాడు. ఈ క్రమంలో గత జూన్ నెల ఐదో తేదీన మద్యం తాగి వచ్చి భార్యను కొట్టి ఇంటి నుంచి గెంటేయడంతో పుష్పరాజ్యం గ్రామ పెద్దలను ఆశ్రయించింది. పెద్దలు హెచ్చరించినా ప్రసాద్ భార్యను ఇంటికి రానివ్వకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

జిల్లా కారాగారం సందర్శన

ఏలూరు అర్బన్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ శుక్రవారం స్థానిక జిల్లా కారాగారాన్ని సందర్శించారు. కారాగారంలోని ఖైదీలకు అందిస్తున్న ఆహారం, నీరు, వైద్య సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇంటి పట్టాలు ఇవ్వాలని నిరసన

కామవరపుకోట : కామవరపుకోట శివారు పాతూరు అంబేద్కర్ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు వెంటనే మంజూరు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గ్రామస్తులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 40 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని ఎస్‌సి దళితులు ఉన్నారని, పంచాయతీ పన్నులు, కరెంటు బిల్లులు కడుతున్నారని, సీసీ రోడ్లు నిర్మించారని, కాని ఇప్పటివరకు ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడం దళితుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నాయన్నారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం దళితుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి కామవరపుకోట పాతూరులోని ఎస్‌సి కాలనీని పరిశీలించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే దళిత ప్రజా సంఘాలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, ఎం.వీరయ్య, చిన్న దుర్గారావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని మక్కినవారిగూడెంలో శుక్రవారం నిర్వహించిన కటిడిపి కూటమి విజయోత్సవ ఆత్మీయ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం స్థానిక జెడ్‌పి హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. పాఠశాల స్థలం ఆక్రమణకు గురైందని హెచ్‌ఎం వెంకటేశ్వరరావు ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లడంతో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసేవిధంగా కృషి చేస్తానన్నారు. జమ్మిచెరువు అభివృద్ధికి రూ.3.70 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు చేపడతామని, రైతులందరికీ సాగు నీరు అందేలా చూస్తామని తెలిపారు. మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్ల అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మండలంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిసి సెల్ నూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు, తోటపల్లి మాజీ సర్పంచి ఆరేపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధికి శుక్రవారం వినతిపత్రం అందించారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి పెద్ద కొఠాయి నుంచి గొల్లనపల్లి వరకు మైలవరం ఆర్‌అండ్‌బి డివిజన్ పరిధిలో ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు దుస్థితి వల్ల జరుగుతున్న ప్రమాదాల గురించి, గ్రామాల్లో నిర్మించాల్సిన సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు, బిటి రోడ్లను ఏర్పాటు చేయాలని, అందుకు నిధులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎఇ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి సెక్టార్ పరిధిలోని దర్భగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఒ తులసి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల వరకు తల్లి పాలను ఇవ్వడం బిడ్డకు శ్రేష్టమన్నారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు శ్రీమంతాలు చేశారు.

టి.నరసాపురం : పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి అన్నారు. మండలంలోని కేతవరంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం-1లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

ముసునూరు : తల్లిపాలు బిడ్డకు పౌష్టికాహారాన్ని, శక్తిని ఇస్తాయని సర్పంచి పిల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని చింతలవల్లి శివారు గోగులంపాడు గ్రామంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పిల్లి రాజకుమారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు తమ బిడ్డకు ఎంత ఆరోగ్యంతో పాటు శక్తిని ఇస్తాయో అవగాహన కల్పించారు.

పోలవరం : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని వెంకటరెడ్డిగూడెం, జగన్నాథపేట-2, ఇటికలకోట, పోలవరం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం గర్భిణులకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను అంగన్వాడీ టీచర్ పిఎస్.కుమారి వివరించారు.

ముదినేపల్లి : తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న అన్నారు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో బిడ్డ తల్లులకు శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

మండవల్లి: మండవల్లిలో బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ దీప్తి పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

కామవరపుకోట : రావికంపాడు, కొండగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ముర్రు పాలు ప్రాముఖ్యత గురించి గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు.

కలిదిండి : మండలంలోని కొండూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను సూపర్ వైజర్ కరుణకుమారి తెలిపారు. బాలింతలకు, గర్భిణులకు నిర్వహించిన కార్యక్రమంలో ఎఎన్‌ఎం జి.స్వప్న, ఆశా వర్కర్ పి.వెంకటేశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్స్ ఎం.విశాల, జి.రామతులసి పాల్గొన్నారు.

NOTICE

మహారాజశ్రీ కొవ్వూరు IXth Addl. District Judge వారి కోర్టులో

I.A. 578/2019, A.S. /2019

Between:

పిటీషనరు (అప్పిలెంటు):

శ్రీ యంత్రప్రగడ అబ్బులు

AND

రెస్పాండెంట్లు:

శ్రీ చేకూరి పద్మనాభం (died), etc.,

To:

12) Smt. Geddam Jamuna, W/o. Rajesh, Karakatla, Tadepalligudem

20) Smt. Relangi Durga, W/o. Veera Venkata Satyanarayana, Near Sangam Office, Akkayyapalem, Door No. 45-33-34, Vizag.

పై నెంబరులోని పిటిషనరు అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన 45 రోజులు ఆలస్యమును Condone చేయించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున సదరు పై పిటీషనుపై 12, 20 రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు **ది. 13-08-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగును.

మద్దిపాటి శ్రీనివాస్
అడ్వకేట్, కొవ్వూరు

పాస్‌పోర్టు పోయినది

గెడ్డం లలితకుమారి, భర్త: భీముడు (లేటు) అను నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నంబర్: **S 1589099** గల పాస్‌పోర్టు **ది.31-07-2024వ తేదీన** జిరాక్స్ తీయించుకునే నిమిత్తం తణుకు మండలం, వేల్పూరు గ్రామములోని మాఇంటి వద్ద నుండి గ్రామ మెయిన్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి చూచుకొనగా నా పాస్‌పోర్టు కనబడలేదు. మార్గ మధ్యలో ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గెడ్డం లలితకుమారి
భర్త: భీముడు (లేటు)
డోర్ నెం. 22-74
పాతమాలపల్లి, వేల్పూరు
తణుకు మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 99593 85427

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 4/2022

Between :
Bank of Baroda, Gannavaram Branch, rep by its Branch Manager, Pogidi Vidya Sagar ..... Plaintiff
And
1) Mr. Penmetsa Venkata Kota Satya Sai Hanuma Subba Raju, S/o Rama Krishna Raju Penumetsa, IAI. House, Sree Sai Veedhi, 4th Lane, Santhi Nagar, Eluru - 534002, West Godavari District.
2) Mrs. Penmetsa Kalyani, W/o Penmetsa Venkata Kota Satya Sai Hanumasubba Raju, Ist House, Sri Sai Veedhi, 4th Lane, Santhi Nagar, Eluru - 534002, West Godavari District.

పై నెంబరు దావా వాది బ్యాంకువారు మీపై దావా బాకీ రు.33,37,101-19 రూ.లకు మరియు వడ్డీ ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకొనే నిమిత్తం ది. 07-08-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

విజయవాడ.
ది.1-8-2024

ఇట్లు
డాక్టర్ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
డా॥ కిలారు బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం, విజయవాడ - 520010
సెల్ : 9440320435.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటుకు ఏలూరుజిల్లా, నూజివీడు సబ్ రిజిష్టారు వారి యిలాకా, నూజివీడు రెవిన్యూ మండలం, నర్సుపేట గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన నర్సుపేట గ్రామ **ఆర్.యమ్.నెం. 34 దాఖలా చ.గ.484** నివేశన స్థలం యిందలి డోర్ నెంబర్ 1-30, **అసిస్మెంట్ నెం.30రు** గల ఆర్.సి.సి.డాబా ఇల్లు **ది. 16-09-2023వ తేదీన** నూజివీడు రెవిన్యూ మండలం, నర్సుపేట గ్రామ కాపురస్తులు మరియు నా తండ్రి గారైన **బొల్లిగర్ల రామచంద్రరావు** వద్ద నుండి దాఖలుపొంది నూజివీడు సబ్ రిజిస్ట్రారువారి యిలాకా **డాక్యూమెంటు నెం. 9024/2023రుగా** రిజిష్టరుకాబడి, తదాది నా సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో అనుభవించుచున్నాడు.

అట్టి క్రమంలో నా క్లయింటు **ది. 31-07-2024వ తేదీన ఉదయం సుమారు గం॥ 9-00ల** సమయంలో సదరు పై తెలిపిన **డాక్యూమెంటు నెం. 9024/2023రు** గల ఓరిజినల్ దస్తావేజును సంచిలో పెట్టుకొని నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి నూజివీడు పట్టణంలోని మైలవరం రోడ్డులో గల జిరాక్సు షాపు వద్దకు వెళ్ళగా, దారి మధ్యలో సదరు సంచి ఎక్కడో జారీ క్రింద పడిపోయినది. దానిపై నా క్లయింటు వచ్చిన దారిలో మరియు ఆ చుట్టు ప్రక్కల వెతికి చూసినప్పటికి సదరు దస్తావేజు కనపడియుండలేదు. కావున పై తెలిపిన ఓరిజినల్ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని, అందజేయగలరు.

నక్కనబోయిన మురళీకృష్ణ
నూజివీడు — న్యాయవాది, నూజివీడు
తేది:02-08-2024
సెల్: 80082 98491

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No. 24/24

Between:
పాలకోడేటి మురళి, S/o. రామలింగేశ్వరరావు, సా॥ గుమ్మంపాడు. ..పిటీషనర్
మరియు
1. వాసిరెడ్డి సతీష్‌రెడ్డి S/o. నరసింహారెడ్డి, విజయనగరం.
2. బుద్దాడ విషాలాక్షి, W/o. సోమేశ్వరరావు, అనకాపల్లి. ...రెస్పాండెంట్స్

పిటీషనర్ వేయించిన ప్రకటన :

పై నెంబరు పిటీషనులోని పిటీషనర్ అయిన పాలకోడేటి మురళి, S/o. రామలింగేశ్వరరావు, సా॥ గుమ్మంపాడు తనను **In solvent** గా **Declare** చేయించవలసిందిగా కోరుచూ పై కోర్టు నందు పిటీషనర్, పిటీషన్ దాఖాలు చేసుకొన్నందున గుమ్మంపాడు ప్రజలకు గాని, యావత్ మంది ప్రజానికానికి గాని, సదరు పిటీషన్ పై ఏ విదమైన అభ్యంతరం వున్ననూ **ది.30-08-2024వ తేదిన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్‌గారి ద్వారా గాని, హాజరై మీ ఆక్షేపణలు లికిత పూర్వకంగా తెలియపర్చుకోగలరు. లేని ఎడల పిటీషనర్ తరుపు పరోక్షంగా తీర్మానించబడునని ప్రజానికానికి తెలియపరుచుచున్నాము

G.N.V.S.CH.Y. PRASAD
Advocate, Tanuku
తణుకు
తేది:31-07-2024
Cell: 77992 35999
Cell: 92480 11366

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తణుకు, ప.గో.జిల్లా వారి కోర్టులో
ఐ.పి.నెం. 23/2024 (క్రెడిటార్ ఐపి)

బిట్వీన్:
సబ్బరపు సత్యనారాయణ -పిటీషనరు/క్రెడిటార్
మరియు
రాకుర్తి శ్రీనివాస్ వగైరా ...రెస్పాండెంట్స్

పిటీషనర్ తరుపున దాఖాలు చేసిన జనరల్ నోటీసు :

పిటీషనర్‌కు బాకీ వున్న రాకుర్తి శ్రీనివాస్ ను ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని, వారు నిమ్మల సూర్యచంద్రరావు పేర్న వ్రాసిన **ద.నెం. 4300/2024 రు** రద్దు వగైరా పరిహారాలు కోరుచూ ది ప్రొవెన్షియల్ **ఇన్‌సాల్వెన్సీ యాక్ట్ సెక్షన్లు 6 (ఎ), 9** క్రింద ఐ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు ఆర్డరు వేసినందున, పై గ్రంథంలో ఎవ్వరికి ఎట్టి అభ్యంతరములున్ననూ శ్రీ కోర్టు వారికి తెలియజెప్పని ఎడల పరోక్షంలో ఐ.పి. తీర్మానం జరుగునని యావన్మందికీ తెలియజేయడమైనది. ఐ.పి వాయుదా **తేది.30-08-2024.**

శ్రీ మద్దిపాటి రాజశేఖర్
అడ్వకేట్, తణుకు
తణుకు
తేది:31-07-2024
Cell: 94901 71419

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
O.S. No. 22/2023

Between:
శిష్లా వెంకట సుబ్రహ్మణ్యం -వాది
AND
శిష్లా వెంకట రమణ అండ్ అదర్స్ -ప్రతివాదులు

పేపరు ప్రకటన

D-1: శిష్లా వెంకట రమణ, S/o. late వెంకట సత్య రంగారావు, హిందు, హౌస్ వైఫ్, డో.నెం. 17-21-26/24, శ్రీ సాయిదుర్గ టవర్స్, వేమవరం ఏరియా, ఉండ్రాజవరం రోడ్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

D-2: శిష్లా స్రవంతి, D/o. late వెంకట సత్య రంగారావు, హిందు, Inam, -do-, -do-, -do-.

D-3: శిష్లా ప్రవల్లిక, D/o. late వెంకట సత్య రంగారావు, హిందు, Inam, Inam, -do-, -do-, -do-

D-10: వస్కా రమేష్, S/o. సత్యనారాయణ, హిందు, Cultivation, డో.నెం. 5-182, బోడసకుర్రు, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నంబరు దావాలో O.S. 22/2023 లో ప్రతివాదులు అయిన D1 to D3 మరియు D10 మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం D1 to D3 మరియు D10 ప్రతివాదులు అయిన మీకు పేపరు ప్రకటన వేయమని శ్రీ కోర్టు వారు ఆర్డరు పాస్ చేసియున్నారు. **వాయిదా 09-08-2024వ తేదీన అయి వున్నది.** D1 to D3 మరియు D10 ప్రతివాదులు అయిన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 09-08-2024, సమయం: 10.30 ని॥లు

K.MALLAPA RAJU
K.S.SRIRAM
Advocates, Amalapuram

IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 446 of 2024

Between:
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer, ...Plaintiff
And
Smt.A V Mangatayaru ...Defendan

To
Smt.A V Mangatayaru, W/o.P SV Prasad, Aged Major, Occ: Business, R/o.C/o Satya Srinivasa Traders, Kapulapeta, Opposite of SBI ATM, West Godavari Andhra Pradesh-534199.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 2,86,498.43ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 19-08-2024.

In case of your failure to attend before the Court on **19-08-2024** at **10-30** A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Rama Aprts,
Opp: R.S.Brothers, Chandanagar
Gangaram Village, HYDERABAD-50

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No. 2105 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.M.Narendra Nadh ...Defendant

To
Sri.M.Narendra Nadh, S/o.Sambasiva Rao, Aged about 51 Years, Occ: Employee, R/o.D.No.16-21/A, Bikkinavai Street, Jangareddigudem, West Godavari Dist, A.P-534447.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of 1,88,429-73ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 08-08-2024.

In case of your failure to attend before the Court on 08-08-2024 at 10-30A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Rama Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.